RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 20 | పేజీలు : 4 | శుక్రవారం 24 జూలై 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## గిరిజన పాఠశాలలకు పక్కా భవనాలు..

### ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం

- వచ్చే ఏడాది నాటికి గిరిజన ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనాలు
- ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోకి 1.10 లక్షల మంది విద్యార్థులు చేరారన్న మంత్రి
- తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం
- మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టుల భర్తీ పూర్తి చేశామని వెల్లడి

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నేడు నిర్ణయం తీసుకోనున్న కేంద్రం

కేంద్రంతో సీజేపీ చర్చలు..

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై గడువు కోరిన ప్రభుత్వం

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు పట్టు వీడని సీజేపీ

నేటి మధ్యాహ్నం వరకు గడువు కోరిన కేంద్ర ప్రభుత్వం

పరిహారం, విద్యార్థులపై కేసులు ఎత్తివేయడానికి సూత్రప్రాయ అంగీకారం

డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయని సీజేపీ స్పష్టీకరణ





## అన్ని పదవులు ఒకేసారి ఆశించవద్దు

గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టాలని హితవు

పవన్ కోసం కలసికట్టుగా పనిచేద్దాం

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని జనసైనికులకు నాదెండ్ల పిలుపు

**అమరావతి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా జనసేన శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. పార్టీలో అంతర్గత విభేధాలకు, గ్రూపు రాజకీయాలకు ఏమాత్రం తావులేకుండా అందరూ కలసికట్టుగా పనిచేయాలని స్పష్టం చేశారు. "మనమంతా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వం కోసమే పనిచేస్తున్నాం.. వ్యక్తిగత వర్గాలు వద్దే వద్దు" అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో అనేక ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ జనసేన ధైర్యంగా నిలబడిందని, విజయవాడలోని 39 డివిజన్లలో పోటీ చేసి సుమారు 50 వేల ఓట్లు సాధించడమే పార్టీకి ఉన్న క్షేత్రస్థాయి బలానికి నిదర్శనమని అన్నారు.

## మీకు మార్కులు తగ్గితే లోకేశ్‌కు

# మార్కులు తగ్గినట్టే

- రంపచోడవరంలో చంద్రబాబు
- రంపచోడవరంలో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి
- 'డ్రగ్స్ వద్దు బ్రో' హ్యాండ్‌బుక్, 'బడి కోసం' డోనర్ వెబ్ పోర్టల్ ఆవిష్కరణ
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడి
- గత ప్రభుత్వ అప్పులను తీరుస్తూనే సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తున్నామని స్పష్టీకరణ



**రంపచోడవరం**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మార్కులు తగ్గితే, అది విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు మార్కులు తగ్గినట్లేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించారని, విద్యారంగంపై ఆయనకున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. విద్యారంగంలో మార్పు తీసుకురావాలన్న తపనతో ఆయన పనిచేస్తున్నారని, ఇప్పటికే ప్రభుత్వ స్కూళ్లలో కనిపిస్తున్న మార్పులు చూస్తుంటే ఆనందంగా ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో నిర్వహించిన 'మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్' సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం మాట్లాడు తూ.. "కొత్త జిల్లా ఏర్పాటయ్యాక తొలిసారి ఇక్కడికి వచ్చాను. ఇవాళ నేను కూడా టీచర్‌ను అయ్యాను, నేర్చుకోవడానికి విద్యార్థిని అయ్యాను, తల్లిదండ్రులకు చెప్పడానికి మెంటర్‌గా మారాను" అని అన్నారు. పిల్లల భవిష్యత్తు బాధ్యతను తల్లిదండ్రులిద్దరూ తీసుకోవాలని, అప్పుడే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని హితవు పలికారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మార్పులు ప్రారంభమయ్యాయని, దీని ఫలితంగానే ప్రైవేట్ పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని, ఇదే ప్రభుత్వ స్కూళ్ల సత్తా అని గర్వంగా ప్రకటించారు. గిరిజన ప్రాంతాల్లోని పిల్లలు మట్టిలో మాణిక్యాలని, వారికి అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## జనావాసాల పరిధిలోనే

# ఇందిరమ్మ ఇళ్లు

ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలి

ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముంది

పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలి



**హైదరాబాద్**

నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు. క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ. 11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇళ్లను నిర్మించనున్నారు.



## నీట్ నిరసనల మాటున భారీ కుట్ర

- భారత సైన్యమే లక్ష్యంగా దుష్ప్రచారం!
- నీట్ పేపర్ లీక్ నిరసనలను వాడుకోవాలని చూస్తున్న విద్రోహ శక్తులు
- ఆర్మీ, పోలీసుల పేరుతో ఫేక్ వీడియోలను సర్క్యులేట్ చేస్తున్న వైనం
- ప్రభుత్వ సంస్థలపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యం
- భారత సైన్యాన్ని లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారం జరుగుతోందని హెచ్చరిక
- హింసను ప్రేరేపించేందుకు డీప్‌ఫేక్, ఏఐ వీడియోల వినియోగంపై నిఘా వర్గాల అలర్ట్

## ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే

# మోదీ పెట్టుకున్నారు

- 'నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో యువత కదం తొక్కుతున్నారు
- 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతున్నారు
- మీడియా రాకున్నా యువత ఒంటరిగా ఢిల్లీ వీధుల్లో పోరాటం చేసింది
- యువతపై జరుగుతున్న దాడులు దారుణం.



**హైదరాబాద్**

దేశ రాజధాని ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా యువత అద్భుత పోరాటం జరుగుతోందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారు. యువత.. మోదీ ప్రభుత్వాన్ని కూలగొడతారు. రాజ్యామా ఉలిక్కిపడు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో యువత కదం తొక్కుతున్నారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతున్నారు. మీడియా రాకున్నా యువత ఒంటరిగా ఢిల్లీ వీధుల్లో పోరాటం చేసింది. యువతపై జరుగుతున్న దాడులు దారుణం. ఢిల్లీలో జరిగిన ఘటనలు అమానుషం.. పిల్లలపై పోలీసులు దాడులు చేశారు. విద్యార్థులు న్యాయం అడిగితే పోలీసులు దౌర్జన్యానికి దిగారు. యువకులను దారుణంగా కొట్టారు. యువత జవాబుదారీతనం కోరుతున్నారు. ఉద్యమ పార్టీగా మాకు ప్రజా ఉద్యమాల పట్ల గౌరవం ఉంది. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే మోదీ పెట్టుకున్నారు. ప్రధాని మోదీ కొరివితో తల గోక్కుంటున్నారు. విద్యార్థులు మంత్రి పదవి అడగలేదు. న్యాయం చేయాలని మాత్రమే కోరుతున్నారు. ఢిల్లీలో ఇటీవల ఘటనలు చూస్తే నా కళ్లలో నీళ్లు వచ్చాయి. ఈ జనరేషన్ చావుకు భయపడే రకం కాదు. యువతకు పొట్టు పొట్టు ఆకలి ఉంది.. మోదీ ప్రభుత్వాన్ని కూలగొడతారు.

శుక్రవారం 24 జూలై 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# మన పిల్లల భవిష్యత్ మన చేతుల్లోనే..!!

బంగారు బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం

....ఏపీ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

....నల్ల మాడ లో...ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



నల్లమాడ జులై 24 సీమ వార్త సాయంత్రం.

రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ప్రత్యేక కృషితో విద్యా రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అన్నారు. నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే 4 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. వీరితో పాటు డీఈఓ కిష్టప్ప, విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మౌలిక వసతుల కల్పన, ఆధునిక బోధన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. “తల్లికి వందనం” పథకం ద్వారా ఇంట్లో చదువుకునే ప్రతి బిడ్డకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తల్లుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయడం ద్వారా విద్యకు ప్రోత్సాహం - మిగతా 3లో

# సర్కార్ విద్యపై లోకేష్ మార్క్!

....మంత్రి నారా లోకేష్ మార్క్ అంటే ఇలా ఉంటుంది

....మెగా పీటీఎం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

....ఆత్మకూరు జడ్పీ స్కూల్లో ఆహ్లాదకర వాతావరణంలో కార్యక్రమం

....పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి సరదాగా గడిపిన ఎమ్మెల్యే సునీత

....39,749 మందికి రూ.51.67కోట్లు తల్లికి వందనం ద్వారా అందించాం

....ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దామన్న సునీత




ఆత్మకూరు జూలై 24 సీమ వార్త సాయంత్రం.

ఏ ప్రభుత్వ పాఠశాలలో చూసినా మెరుగైన సౌకర్యాలు, మంచి మార్కులతో రాణిస్తున్న విద్యార్థులు కనిపిస్తున్నారని.. ఇది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్క్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరులోని జడ్పీ హైస్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఆత్మకూరులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి ఆమె ర్యాలీగా పాఠశాల ప్రాంగణానికి చేరుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు స్వాగతం సుస్వాగతం గీతాలాపనతో స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సెల్ఫీ ఫ్రేమ్ లో సెల్ఫీలు తీసుకున్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మీ పిల్లలు ఎలా చదువుతున్నారో తెలుసుకున్నారా.. పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఉపాధ్యాయులు ఎలా పని చేస్తున్నారు, భోజనం బాగుందా, తల్లికి వందనం పథకం అందిందా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన కనిపించింది. ఆ తర్వాత విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. అందంగా ముగ్గులు వేసిన మహిళలను అభినందించారు. ఆ తర్వాత విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం ఎన్.ఆర్.ఐ పాటిబండ్ల ప్రభాకర్ 1లక్ష రూపాయలు పాఠశాలకు విరాళం అందించారు. పి.సిద్దారాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు ఆత్మకూరు స్కూల్ లో 1977 – 1978సం లో చదివగా.. గత డిసెంబర్ లో గుండెపోటుతో మరణించారు. అయన కుమారులు గుంటూరు మంజునాథ్, పవన్ కళ్యాణ్ లు 50వేల రూపాయలు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా విరాళం అందించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా తన మరిది రామాంజనేయులు పేరుపై 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ 1950సంవత్సరంలో ఇక్కడ ఒక పూరి గుడిసెలో పాఠశాల - మిగతా 3లో

# సర్కారు స్కూల్ల లో కార్పొరేట్ విద్య..!!

.....పిల్లల భవిష్యత్‌కు మెగా పీటీఎమ్ బలమైన వేదిక

పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తున్న కూటమి ప్రభుత్వం

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు








కళ్యాణదుర్గం, జూలై 24: సీమవార్త సాయంకాలం

విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతా యని, ఆ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం మెగా పీటీఎమ్--4.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మెగా పీటీఎమ్--4.0లో భాగంగా కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్--టీచర్స్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంత్‌బాబు, డీఎస్పీ రవిబాబు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, ఎంఈఓ బాబు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ రమేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మంచి నడవడిక, సమయపాలన, క్రమశిక్షణ వంటి విలువలను ఉపాధ్యాయులు అలవర్చాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచి, వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పిల్లలతో ప్రతిరోజూ కొంత సమయం గడిపి వారి విద్యా పురోగతిని తెలుసుకోవడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ‘తల్లికి వందనం’ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 42,70,802 మంది తల్లుల ఖాతాల్లో రూ.10,120.78 కోట్లు జమ చేయగా, 67,47,190 మంది విద్యార్థులు లబ్ధి పొందారని తెలిపారు. ఇప్పటికే 95 శాతానికి పైగా అర్హులైన తల్లుల ఖాతాల్లో నగదు జమ అయిందని, మిగిలిన వారికి వచ్చే నెలలోగా అందజేస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 9వ, 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల ప్రయాణ సౌకర్యం కోసం ఎస్సార్సీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.4 కోట్ల వ్యయంతో 6,500 సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. కళ్యాణదుర్గం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఇటీవల నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంసలు అందుకోవడం ఈ పాఠశాలకు గర్వకారణమని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం పదో తరగతిలో 500 మార్కులు సాధించిన ఏడుగురు ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించి, ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అలాగే పాఠశాలలో నిర్మాణంలో నిలిచిపోయిన ప్రహరీ గోడ పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. మెగా పీటీఎమ్ సందర్భంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, ప్రవర్తన, అభ్యాస నైపుణ్యాలపై వివరాలు తెలియజేయగా, తల్లిదండ్రులు కూడా పలు సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల--ఇంటి మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని సమావేశంలో పలువురు అభిప్రాయపడ్డారు.

# స్టూడెంట్స్‌పై గురుతర బాధ్యత.... పేరెంట్స్, టీచర్స్ దే..!!

.... తల్లికి వందనం తో.....రాష్టం లో 67,47,190 మంది విద్యార్థులకు రూ, 10,120.78 కోట్లు జమ.

.... ప్రభుత్వ స్కూళ్లలో ఆ ముగ్గురితో ఆత్మీయ సమావేశం.

.... గోరంట్ల, పులేరు,వానవోలు హైస్కూలలో పిటిఎమ్ 4.0 ఆత్మీయ సమావేశాలు.

.... ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు డైరీలు పంపిణీ.

.... గోరంట్ల హైస్కూల్లో పాల్గొన్న... మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్.

గోరంట్ల జులై 24 సీమ వార్త సాయంత్రం.






గోరంట్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్, వానవోలు, పులేరు,నందు మెగా పేరెంట్స్,టీచర్స్ 4 0. మీటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుత్తా బాలక్రిష్ణ చౌదరి కూటమి ప్రభుత్వం అందించిన తల్లికి వందనం గురించి ముఖాముఖీ చర్చించడం జరిగింది అనంతరం పిల్లలు తమ తల్లి తండ్రులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తన నియోజకవర్గం విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు సవితమ్మ ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 9,10 తరగతి విద్యార్థులకు డైరీలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశాల్లో మండల కన్వీనర్ చౌదరి మాట్లాడుతూ తల్లికి వందనం తో రాష్టం లో 67,47,190 మంది విద్యార్థులకు రూ, 10,120.78 కోట్లు జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు. కార్పొరేటు స్కూల్స్కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య క్రమశిక్షణతో కూడిన నడవడిక లభిస్తోందని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళలడైరెక్టర్ సోమశేఖర్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్,బాయ్స్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఈశ్వర్ ప్రసాద్, శ్రీ సత్యసాయి జిల్లా రెడ్ క్రాస్ సోసైటి అధ్యక్షులు జి ఎం సురేష్,గోరంట్ల టౌన్ 6మ్యాన్ కమిటి సభ్యులు నాగేనాయక్, నిమ్మల శ్రీధర్,బీరే వేణు,గిరిధర్ గౌడ్,కురమల జయరాం, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి,స్కూల్ కమిటీ చైర్మన్ నరసింహ,జనసేన మండల అధ్యక్షులు సంతోష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సింగల్ విండో డైరెక్టర్ నబిరసూల్, దేవాంగం శ్రీనివాసులు,బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మీనా రాయణ, మాజీ వార్డు మెంబర్లు నాగరాజు, పసుపులేటి శ్రీనివాసులు, మేదర శ్రీనివాసులు, కూరబ మల్లిఖార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్టానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సీమ వార్త సాయంకాలం
శుక్రవారం
24 జూలై 2026

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సమష్టి కృషే మార్గం

## జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీసభ్యురాలు, అమరాపురంమండల మాజీ ఎంపీపీ



**అమరాపురం జులై 24 సీమ వార్త సాయంత్రం** మండలంలోని హేమవతి పంచాయతీ పరిధిలోని ఎంపీపీ పాఠశాల మరియు జడ్పీహెచ్ఎస్ హైస్కూళ్లలో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సభ్యురాలు, అమరాపురం మండల మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులనుద్దేశించి మీనాక్షి రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాఠశాల, ఇల్లు ఒకే తాటిపై నడవాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సత్సంబంధాలు ఏర్పడటానికి ఈ సమావేశాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. సమావేశంలోనివిద్యార్థులు చదువులో సాధిస్తున్న పురోగతిని, వారి క్రమశిక్షణను, ప్రతిభను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తల్లిదండ్రులతో పంచుకోవడానికి ఈ వేదిక చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. సమష్టి కృషి కేవలం ఉపాధ్యాయుల చొరవ మాత్రమే కాకుండా, తల్లిదండ్రులు సైతం పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పిలుపునిచ్చారు. నైతిక విలువలు – క్రమశిక్షణ: కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా మంచి సంస్కారం, పెద్దల పట్ల గౌరవం, తోటివారితో సత్ప్రవర్తన వంటి నైతిక విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. సమయపాలన: ప్రతిరోజూ క్రమం తప్పకుండా బడికి హాజరుకావడం, ఇంటి వద్ద సమయానికి హోంవర్క్ పూర్తి చేయడం వంటి మంచి అలవాట్లను తల్లిదండ్రులు దగ్గరుండి పర్యవేక్షించాలని కోరారు. ప్రోత్సాహం: పిల్లల చిన్నచిన్న విజయాలను అభినందించాలని, ఒకవేళ చదువులో వెనుకబడితే వారిని నిరుత్సాహపరచకుండా మరింత కష్టపడేలా వెన్నుతట్టి ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు హితవు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల తరఫున వక్తలు మాట్లాడుతూ... తమ ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు, తమ వెన్నంటి ఉంటూ ప్రతీ అడుగులోనూ మద్దతుగా నిలుస్తున్న తల్లిదండ్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో భవిష్యత్‌లో మరింత గొప్ప ఫలితాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.
ఈ మెగా పేరెంట్స్ మీటింగ్‌ను విజయవంతం చేయడానికి విచ్చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్



**లేపాక్షి జులై 24 సీమ వార్త : సాయంత్రం.** మండల కేంద్రంలోని ఎంజేపీ గురుకుల పాఠశాలలో శుక్ర వారం నిర్వ హించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం శాసనసభ్యులు పద్మ భూషణ్ నంద మూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్య దర్శులు బాలాజీ, శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లా డుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని పేర్కొ న్నారు. నాణ్యమైన విద్య అందించ డంలో ఇలాంటి మెగా పిటిఎం కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచిం చారు. కార్యక్ర మంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ కన్వీనర్ అభిలాష్, బీజేపీ కన్వీనర్ నరసింహమూర్తి, జనసేన కన్వీనర్ బాలాజీ, ఎంఈఓ నాగరాజ్, కుళ్లా యప్ప, కూటమి నాయకులు సిటీ ఆంజనేయులు, అంగడి అంజి, మల్లికార్జున, డిష్ మంజు, సూర్య ప్రకాశ్, కూటమి యువతతో పాటు విద్యార్థుల తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ హయాంలోనే విద్యకు పెద్దపీట




**మడకశిర జులై 24 సీమ వార్త సాయంత్రం.** తెలుగుదేశం పార్టీ హయాంలోనే విద్యకు పెద్దపీట వేయడం జరిగిందని మాజీ సర్పంచ్ మండల క్లస్టర్ కో కన్వీనర్ గుండుమల చంద్రప్ప తెలిపారు. ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు , రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మడకశిర మండలం . కె గుండుమల గ్రామం పరిధిలోని ఉన్న పిఎస్ తండా ప్రాథమిక పాఠశాల, మహాత్మా జ్యోతిబాపులే ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల సంక్షేమ పాఠశాల, గుండుమల ప్రాథమిక పాఠశాల, గుండుమల జిల్లా పరిషత్ పాఠశాల, స్కూల్ జరిగిన మేఘ పేరెంట్ మీటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన గుండుమల మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప . ఈ సందర్భంగా చంద్రప్ప ప్రసంగిస్తూ నేటి బాలలే రేపటి పౌరులు ఉపాధ్యాయులు బోధించిన విద్యను నేర్చుకుని జీవితంలో అత్యున్న స్థాయికి ఎదగాలని వారి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని ప్రభుత్వం మీకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో అమ్మ ఒడి క్రింద ఒక్కరికే 15000 అందించింది, కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నారా చంద్రబాబునాయుడు మరియు యువ నాయకులు నారా లోకేష్ అన్న , తల్లికి వందనం కింద కుటుంబం ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 15000 చొప్పున ఇస్తుంది అని పిల్లల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు.గుండుమల గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు పంచాయతీ గ్రామ ప్రజలు.పాల్గొన్నారు.

## శీనప్పల్లి స్కూల్ ల్లో... ఆత్మీయ సమావేశం.

**హాజరైన సింగిల్ విండో అధ్యక్షులు రవిమోహన్, డి వై ఈ ఓ జాన్ రెడ్డిప్ప.**



**గోరంట్ల జులై 24 సీమ వార్త సాయంత్రం.** మండలంలోని శీనప్పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు ఆత్మీయఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు విశిష్ట అతిథి ముఖ్య అతిథులుగా డివైఈవో అయినటువంటి జాన్ రెడ్డప్ప హాజరయ్యారు ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు అయినా వై రవి మోహన్ సింగల్ విండో ప్రెసిడెంట్ గౌనివారిపల్లి జాన్ రెడ్డిప్ప మాట్లాడుతూ తల్లిదండ్రులకు దీక్ష ల్యాబ్ యాప్ ల గురించి విద్యార్థులు సంపూర్ణ మూర్తుత్వం సమాజంలో విద్యార్థులు ఎలా మెలగా మెలగాలి తల్లిదండ్రుల పాత్ర బాధితుల గురించి చక్కగా వివరించారు రవి మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రాపోర్ట్స్ గురించి మరియు స్కూలు పరిసరాల గురించి తల్లిదండ్రులకు వివరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి ఉపాధ్యాయులు అనూష విద్యార్థుల తల్లిదండ్రులకు పిటిఎం గురించి చక్కగా వివరించడం అయినది ఈ కార్యక్రమం చివరన తల్లిదండ్రులతో మ్యూజికల్ చైర్స్ ఆటలను నిర్వహించి గ్రామస్తులను ఉత్సాహపరిచారు చివరిగా అందరితో కలిసి సహభోజనంతో సమావేశం ముగించడం అయినది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివప్ప గోవిందప్ప రంగప్ప రమణప్ప శ్రీనివాసులు ఆంజనేయులు. రమేష్. పి హనుమన్న ఆదినారాయణ. మరియు పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమం జయప్రదం చేయడమైనది

## ముదిగుబ్బ-కదిరి రహదారి విస్తరణ పై హర్షం

## లిబిజెపి కన్వీనర్ వీరాంజి.



**ఓబులదేవరచెరువు (జూలై24)సీమవార్త: సాయంత్రం.** ముదిగుబ్బ-కదిరి రహదారి విస్తరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిధులు మంజూరు చేయడం పట్ల ఓడి చెరువు బిజెపి మండల కన్వీనర్ వీరాంజి హర్షం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ నుంచి కదిరి వరకు (ఎన్ హెచ్-42) రహదారిను నాలుగు లైన్ల విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వం 679.71 కోట్లు మంజూరు చేసి నిధులు విడుదల చేయడంతో వాహనాల రాకపోకలకు ఎంతో సౌకర్యం వంతంగా ఉంటుందన్నారు. వెనకబడిన ప్రాంతం రాయలసీమ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతో కీలకంగా మారుతుందన్నారు అంతరాష్ట్ర సరిహద్దు దూరాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇలాంటి రోడ్ల అభివృద్ధి కేవలం బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ తోనే సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తేవాలని ఆయన ఆకాంక్షించారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి మరువలేనిది

**-మండల సింగల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్**



**అమరాపురం, జూలై 24 సీమ వార్త సాయంత్రం** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం 'మెగా పేరెంట్స్ మీటింగ్' అత్యంత ఘనంగా నిర్వహించారు. వలస విరప సముద్రం గ్రామాలలో జరిగిన కార్యక్రమానికి మండల సింగల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక మంచి పాఠశాల, అంకితభావం గల ఉపాధ్యాయులు, ఆప్యాయతనిచ్చే తల్లిదండ్రులు కలసివచ్చినప్పుడే విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రగతి కేవలం మార్కుల పట్టికకే పరిమితం కాకూడదని, వారి ప్రవర్తన, సృజనాత్మకత, నైతిక విలువలు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పిల్లల బలాలు, మెరుగుపరచుకోవాల్సిన అంశాలపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ముఖాముఖిగా చర్చించుకోవడం అభినందనీయమన్నారు.

**పాల్గొన్న ప్రముఖులు:**
ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, పంచాయతీ కన్వీనర్ బి.ఎస్. నాగరాజు, మీసేవ నిరంజన్, చంద్రశేఖర్ గౌడ్, టీఎన్టీయూసీ కార్యదర్శి మంజన్న, బీసీ సెల్ కార్యదర్శి రామ్మూర్తి, బూత్ కన్వీనర్ తిమ్మారెడ్డి, భీమరాజు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వానవోలు ప్రైమరీ స్కూల్ ల్లో... మెగా పేరెండ్స్ మీటింగ్.




**గోరంట్ల జూలై 24 సీమ వార్త సాయంత్రం.** మోడల్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాల వానవోలు లో మెగా పేరెంట్స్ మీటింగ్ హెడ్ మాస్టర్ లలిత బాయ్ అధ్యక్షతన పాఠశాల పిల్లలు మరియు తల్లిదండ్రులు ల సమావేశము నిర్వహించడము జరిగింది. ప్రభుత్వం పాఠశాలల పిల్లల కోసం కల్పించే అన్నీ రకాల సదుపాయాలు మధ్యాహ్నం భోజన పథకం, తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్ మొదలగు వాటి గురించి మేడం గారు సవివరంగా వివరించారు. పిల్లలకు చదువు చాలా ముఖ్యం అని, పిల్లలు బడిలో ఉండాలి, పనిలో ఉండకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ గారు ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు. ఆఖరిగా సహపంక్తి భోజనాలు చేసి సమావేశాన్ని ముగించాము.

## పెనుకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్లు యధాతతం.

**రైటర్ల పెన్ డౌన్ ప్రభావం లేదు... సబ్ రిజిస్టర్.**




**పెనుగొండ జులై 24 సీమ వార్త సాయంత్రం.** పెనుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోకి వచ్చు గ్రామాల ప్రజలందరికి తెలియజేయడమేమనగా, దస్తావేజు లేఖర్లు చేపట్టిన పెన్ డౌన్ కారణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దస్తవేజుల రిజిస్ట్రేషన్లు నిలిచిపో యాయన్నది వాస్తవం కాదు . కావున రిజిస్ట్రేషన్ నిమిత్తమై వచ్చు ప్రజలు పెనుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిని సంప్రదించినచో మీ దస్తావేజులు తయారు చేయడంలోను మరియు పి డి ఈ నమోదు చేయడం లోను మీకు సహకరించి సదరు దస్తావేజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావడానికి మీకు సంపూర్ణ సహకారం అందజేసేదరు అని తెలియజేయడమైనది. రిజిస్ట్రేషన్ విషయమై మీ సందేహాలు నివృత్తి కొరకు నేరుగా సబ్ రిజిస్ట్రార్ ని గాని కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని సబ్ రిజిస్టర్ కోరారు.


## మన పిల్లల భవిష్యత్ మన చేతుల్లోనే..!!

-మొదటిపేజీ తరువాయి

అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద 67,47,190 మంది విద్యార్థుల కోసం రూ.10,120.78 కోట్లు, 42,70,802 మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో "అమ్మఒడి" పథకాన్ని ఒకే బిడ్డకు పరిమితం చేసి, కుటుంబంలోని ఇతర పిల్లల చదువుకు అన్యాయం జరిగిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం ప్రతి విద్యార్థి విద్యాభ్యాసానికి అండగా నిలుస్తోందని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ చూపాలని, పాఠశాలలతో సమన్వయం చేసుకుంటూ వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు గేమ్స్ లో ప్రదర్శించిన ప్రతిభను ఎమ్మెల్యే అభినందించగా, ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మైలేజ్ శంకర్ సహకార సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, సీఐ శ్రీనివాసులు, తహసిల్దార్ మనోజ్ కుమార్ ఎంపీడీవో అంజనప్ప ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,రిటైర్డ్ హెచ్ఎం లక్ష్మన్న, ఎంఈఓ లు వేమనారాయణ ,సురేష్ కుమార్, మాజీ టీడీపీ కన్వీనర్ కేశవరెడ్డి ,టీడీపీ నాయకులు సలాం ఖాన్, గన్ రెడ్డి,గోవర్ధన్ , శ్రీనివాసులు ,బుట్టి నాగభూషణం, రమణ ,వెంకటనారాయణ , మణి మాల,పలువురు కూటమి పార్టీల బిజెపి, జనసేన ,టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ విద్యపై లోకేష్ మార్క్..!!

-మొదటిపేజీ తరువాయి



ప్రారంభమైందన్నారు. ఇసుకలో అక్షరాలు రాసి చదువు నేర్చుకున్నారన్నారు. అక్కడి నుంచి ముగ్గురు దాతలు ముందుకొచ్చి 4.50 ఎకరాల స్థలాన్ని అందించగా.. గ్రామస్థుల శ్రమ దానంతో పాఠశాల ఏర్పడిందన్నారు. ఇక్కడ చదువుకున్న ఎంతోమంది డాక్టర్లు, ఇంజనీర్లు వివిధ స్థాయిలలో ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు బాగా చదుకోవాలని చూశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. గతంలో జగన్ రెడ్డి పుస్తకాలు, పిల్లలకు ఇచ్చే వాటిపై కూడా తన ఫోటోలు వేసుకున్నారన్నారు. పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదని.. మంత్రి నారా లోకేష్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోలతో విద్యా కానుక కిట్లు అందజేశారన్నారు. గతంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొదటి ఏడాది కన్నా ఎక్కువగా 67లక్షల 47వేల 190మంది విద్యార్థులకు 10వేల 121 కోట్లు తల్లికి వందనం అందజేశారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోనే 39వేల749 మందికి రూ.51.67కోట్లు తల్లికి వందనం ద్వారా అందించారన్నారు. ఆత్మకూరులో మల్లికార్జున అనే వ్యక్తి ఇంట్లోనే ముగ్గురు పిల్లలకు 39వేలు అందగా.. పి.కొత్తపల్లి ముత్యాలప్ప ఇంట్లో ఐదు మంది పిల్లలు ఉండగా 65వేలు అందించారన్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్ ద్వారా తమ పిల్లలు ఏ విధంగా చదువుతున్నారని తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే అనేక సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని.. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు..

సీమ వార్త సాయంకాలం

శుక్రవారం
24 జూలై 2026

## టీడీపీ సమన్వయ సమావేశంలో రమేష్ నాయుడు



**టి.సుండుపల్లి, జూలై 24 సీమ వార్త సాయంత్రం** రాజంపేటలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో సుండుపల్లి మండల టీడీపీ అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంపై నాయకులు, కార్యకర్తలు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా వివరించి, ప్రతి అర్హులకూ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, పార్టీ బలోపేతమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేపాక్షి ఎం జె పి లో పేరెంట్ టీచర్స్ సమావేశం



**లేపాక్షి జూలై 24 సీమ వార్త** : మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ వసతి గృహ పాఠశాల నందు లు ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా హిందూపురం శాసనసభ్యులు బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాస రావు, బాలాజి హాజర య్యారు. వారితో పాటు టిడిపి మండల అధ్యక్షులు అభిలాష్, మాజీ ఎం.పీ.పీ ఆనంద్ ఆ జనసేన మండలా ధ్యక్షులు బాలాజీ , బిజెపి మండల అధ్యక్షులు నరసింహ మూర్తి, ఎస్ ఎం సి చైర్మెన్ షఫీ, కో కోఆప్షన్ మెంబర్ షేక్షావలి, ఎంఈఓ లు నాగరాజు, కులాయప్ప, ప్రిన్సిపాల్ చందన, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యా ర్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా జయప్రదం చేయడం జరిగింది. సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.

## సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు



**సోమందేపల్లి జూలై 24 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులను శుక్రవారం కూటమి నాయకులు పరిశీలించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద నుండి భగీరథ సర్కిల్ వరకు డివైడర్ మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం మంత్రి సవితమ్మ 10 లక్షల రూపాయలు మంజూరు చేశారని దీనివలన రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని హిందూపురం పార్లమెంటు కార్యదర్శి నీరు గంటి చంద్రశేఖర్ తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి, సోమశేఖర్, వడ్డే శివప్ప, జనసేన మండల కన్వీనర్ జబీవుల్లా, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప, గట్టు మహేంద్ర, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఒకే బైక్‌పై ఆరుగురు యువకులు.. వెంటపడి పట్టుకున్న పోలీసులు..

**యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చిన.. సీఐ**

**ప్రమాదం జరిగితే ఈ పరిస్థితి ఏంటి.. మీ కుటుంబాల గురించి ఆలోచించండి**

**హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్**





**లేపాక్షి జులై 24 సీమ వార్త సాయంత్రం** : జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక నిఘా కొనసాగు తోంది. ఈ క్రమంలో భాగంగా గురువారం సాయంత్రం సిఐ జనార్ధన్ చిలమ త్తూరు ఎస్సై శ్రీధర్ వాహనాలు తనిఖీలు చేపడు తుండగా ఒకేద్విచక్ర వాహనంపై ఆరు గురు యువకు లు వస్తున్న విషయాన్ని గమనించారు. అయితే పోలీసుల నుండి తప్పించుకు నేందుకు ప్రయత్నిం చగా సిఐ, ఎస్ఐలు వారిని వెంటపడి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం యువ కులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం రూరల్ సీఐజనార్ధన్ మాట్లాడుతూ ఒకే బైక్‌పై ఇంతమంది ప్రయాణించడం చట్టవిరుద్ధమే కాకుండా ప్రాణాం తక ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు."ఒక్కసారి మీ కుటుంబాల గురించి ఆలోచిం చండి.. మీ కోసం ఎదురుచూసే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల బాధ్యతను గుర్తుం చుకుని ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించండి. ప్రాణాలతోచెలగాటం ఆడొద్దు" అని యువతకు సూచిం చారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా వాహనాలు నడిపే వారిపై మోటారు వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసు కోవడంతో పాటు అవసరమైతే వాహనాలను సీజ్ చేయడం జరుగు తుందని హెచ్చరించారు. ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని,ముఖ్యంగా యువత బాధ్యతా యుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయా లని హిందూ పురం రూరల్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## పార్థివదేహాలకు నివాళులు అర్పించిన ఇంచార్జ్ జగన్మోహన్ రాజు



**టి.సుండుపల్లి, జూలై 24 సీమ వార్త సాయంత్రం** మండలం ఉప్పరపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిన్నగొల్లపల్లి గ్రామానికి చెందిన అబ్బన్నగారి జయరాం, రెడ్డిచర్ల రవీంద్ర పార్థివదేహాలకు రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ప్రగాఢ దుఃఖంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలేపాటి శివరామ నాయుడు, బెల్లాల రమణయ్య, దప్పేపల్లి చంద్రమౌళి, ఎల్.వి. రమణ, మాలేపాటి సురేష్ నాయుడు, నేతి రమేష్, రెడ్డిచర్ల వెంకటయ్య తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## చేనేతలకు రూ" 25 వేలు ఆర్థిక సహాయం -- నేతలకు పాలాభిషేకం



**సోమందేపల్లి జూలై 24 సీమ వార్త సాయంకాలం** చేనేత కార్మికులకు నేతన్న సేవా పథకం ద్వారా రూ" 25 వేల ఆర్థిక సహాయం అందించనున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించడంతో శుక్రవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కూటమి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి సవితమ్మ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెదేపా నేతలు మాట్లాడుతూ రాత్రింబవళ్లు శ్రమించి పట్టు చీరలు నేసే చేనేత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని నేతన్న సేవా పథకం ద్వారా ప్రతి అర్హత ఉన్న చేనేత కార్మికులకు 25 వేల రూపాయలు సహాయం అందించడం చేనేత రంగానికి ఊతమిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, హిందూపురం పార్లమెంటు కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, పట్టణా అధ్యక్షుడు వడ్డే సూరి, జనసేన మండల కన్వీనర్ జబీవుల్లా, నాగరాజు, శివ శంకర యాదవ్, వడ్డే శివప్ప, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప, గట్టు మహేంద్ర, డీలర్లు బాలు, పరంధామ, పూజారి మురళి, అమర్నాథ్ యాదవ్, సోమశేఖర్, మద్దిలేటి, అనసూయ, సుమిత్ర రాయల్, సుజాత, శిరీష పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు

## మహిళా మెడలో గొలుసు దొంగలించిన దొంగలను పట్టు కొన్న కర్ణాటక పోలీసులు తనిఖీలు.



**మడకశిర జూలై 24 సీమ వార్త సాయంత్రం** మండల పరిధిలోని క్యాంపురం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మహిళల మెడలో బంగారు గొలుసులను దోచుకెళ్లే ఇద్దరు దొంగలను పట్టుకున్న కర్ణాటక పోలీసులు పట్టుకున్నారు. వివరాలకు వెళితే మడకశిర మండల పరిధిలోని క్యాంపురం గ్రామానికి ఒకే కుటుంబానికి చెందిన నాగరాజు, రాజు అనే ఇద్దరు అన్నదమ్ములు కర్ణాటక ప్రాంతం మిడిగేసి, మధుగిరి ప్రాంతాలలో ఒంటరిగా ఉన్న మహిళల మెడలో గొలుసు దొంగతనం చేస్తూ కర్ణాటక పోలీసులకు పట్టుబడ్డారు . పూర్తి వివరాల్లోకి వెళితే మడకశిర పట్టణంలోని అమరాపురం బస్టాండులో ఉన్నటువంటి కుదువ వ్యాపారి రాము . షాపులు కర్ణాటక పోలీసులు దొంగలను వెంట తీసుకొని వచ్చి విచారిస్తున్నారు.. మహిళ మెడలో గొలుసులను దొంగలించిన దొంగలు ఎక్కడ కుదువ పెట్టారని విచారణలో తెలిసిందని విశ్వసనీయ సమాచారం... కర్ణాటక ప్రాంతం మధుగిరి, మిడిగేసి పోలీస్ స్టేషన్లకు సంబంధించిన పోలీసులు విచారిస్తున్నారని సమాచారం. అయితే కర్ణాటక ప్రాంతంలో దొంగతనం చేస్తూ చాకచక్యంగా దొరికిన దొంగలను పట్టుకోవడంలో కర్ణాటక పోలీసులు తీవ్ర కృషి చేశారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

## చిరు వ్యాపారాలకు మంత్రి సవితమ్మ చేయూత.

**4 వ వార్డులో తోపుడు బండ్ల పంపిణీ తో చిరు వ్యాపారం ప్రారంభం.**



**గోరంట్ల జులై 24 సీమ వార్త సాయంత్రం** రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖల మంత్రి శ్రీమతి యస్ సవితమ్మ చిరు వ్యాపారులకు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,కుటుంబాలు బలోపేతం కావాలని, తోపుడు బండ్ల పంపిణీ తో ఆదుకుంటున్నారు, అందులో భాగంగా గోరంట్ల 4 వ వార్డు లోని టీడీపీ నాయకుడు శ్రీనివాస సింగ్ కుటుంబా నికి హోటల్ నిర్వహణ కోసం తోపుడు బండిని అందజేశారు,దీంతో శుక్రవారం ఉదయం శ్రీనివాస సింగ్ హోటల్ ప్రారంభం చేశారు, ఈ కార్యక్రమంలో సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, డైరెక్టర్ చాంద్ బాషా, మైనార్టీ నాయకులు ఉస్మాన్ ఖాన్, మహబూబ్ బాషా,కృష్ణ సింగ్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మరియు టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## టిడిపి సీనియర్ నేతతో... మంచూరి భేటీ.



**పోరుమామిళ్ల జూలై 24 సీమవార్త సాయంత్రం.** పోరుమామిళ్ల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సీతా వెంకట సుబ్బయ్య ఆహ్వానం మేరకు, బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మరియు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, నియోజకవర్గ అభివృద్ధి, కార్యకర్తల ఐక్యతపై చర్చించారు. బద్వేల్ నియోజకవర్గానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడంలో మీరూ మాకు తోడుగా నిలిచి, పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు.అందుకు స్పందించిన సీతా వెంకట సుబ్బయ్య బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం కోసం ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

## నూతన ఆర్డీవోగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాగ ప్రసన్నలక్ష్మి



**మడకశిర జూలై 24 సీమ వార్త సాయంత్రం** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం నూతన ఆర్డిఓ గా నాగప్రసన్నలక్ష్మి పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో కొత్తగా ఆడియో కార్యాలయాన్ని ఎమ్మెల్యే, ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక చొరవతో ఆర్డీవో కార్యాలయాన్ని నియోజకవర్గానికి తెప్పించడం జరిగింది. దానిలోని భాగంగానే సంవత్సరం క్రితమే ఇక్కడ ఆర్డీవో కార్యాలయం ప్రారంభించారు. అప్పటినుండి ఇప్పటివరకు పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ ఇక్కడ ఇంచార్జ్ ఆర్డిఓ గా వ్యవహరించారు. ప్రస్తుతం కొత్తగా ఆర్డీవో గా నాగప్రసన్నలక్ష్మిని ప్రభుత్వము నియమించడంతో శుక్రవారం ఆమె పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో నాగప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## ఎమ్మెల్యే బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని పూజలు



**సోమందేపల్లి జూలై 24 సీమ వార్త సాయంకాలం** హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు నందమూరి బాలకృష్ణ ఇటీవల షూటింగ్ లో స్వల్పంగా గాయపడగా మండల తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు త్వరగా కోలుకోవాలని స్థానిక పెద్దమ్మ దేవాలయంలో బాలక్రృష్ణ పేరిట అర్చనలు అభిషేకాలు చేయించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ సినీనటుడుగా కోట్లాది మంది అభిమానుల ప్రేమను, ఎమ్మెల్యే గా ప్రజాసంక్షేమం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అలాంటి నాయకుడు త్వరగా కోలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు కార్యదర్శి నీరు గంటి చంద్రశేఖర్, రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,క్రిష్టప్ప, శివశంకర్ యాదవ్, వడ్డే శివప్ప,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో ఆకస్మిక తనిఖీలు చేసిన పోలీసుల

**దొంగతనాల నివారణకు పటిష్ట చర్యలు**

**షాపుల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు అంగీకారం**



**ధర్మవరం రూరల్ జులై 24 సీమవార్త సాయంకాలం :** ధర్మవరం లో ఇటీవల చోటుచేసుకుంటున్న దొంగతనాల నేపథ్యంలో ధర్మవరం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌లో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలను చేపట్టారు. డిపో మేనేజర్, సూపర్వైజర్‌తో కలిసి ధర్మవరం వన్‌టౌన్, టూటౌన్ సీఐలు బస్టాండ్‌ను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్టాండ్ పరిసరాల్లో పోలీసు పహారా (పెట్రోలింగ్)ను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.అలాగే బస్టాండ్ చుట్టుపక్కల ఉన్న దుకాణాల యజమానులతో సమావేశమై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.దీనికి స్పందించిన వ్యాపారులు సుమారు 10 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు అంగీకరించారు.ప్రయాణికులు తమ విలువైన వస్తువులు, నగదు,బ్యాగుల విషయంలో అప్రమత్తంగా ఉండేలా ప్రతి 20 నిమిషాలకు ఒకసారి మైక్ ద్వారా అవగాహన ప్రకటనలు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.అదేవిధంగా బస్టాండ్‌లో లేదా పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే డయల్–-100కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు,నిఘా చర్యలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881